www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

## ఎంపీ రఘునందన్‌ను పరామర్శించిన కేంద్రమంత్రి బండి సంజయ్

**సిద్దిపేట పవర్, తెలంగాణ బ్యూరో:**

భాజపా ఎంపీ రఘునందన్‌రావును కేంద్రమంత్రి బండి సంజయ్ పరామర్శించారు. ఇటీవల రఘునందన్ కాలికి శస్త్ర చికిత్స జరిగింది. హైదరాబాద్‌లోని నివాసంలో ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. దీంతో బండి సంజయ్ గురువారం రఘునందన్ ఇంటికి వెళ్లారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.



సంపుటి: 01 | సంచిక: 106 | హైదరాబాద్ | శుక్రవారం | 04-07-2025 | పేజీలు: 04 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## వరంగల్ కాంగ్రెస్‌లో ముదురుతున్న విభేదాలు..

### మీనాక్షి నటరాజన్‌ను కలిసిన కొండా దంపతులు

- వరంగల్ కాంగ్రెస్‌లో ముదిరిన వర్గపోరు
- ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో మంత్రి కొండా సురేఖ, మురళి భేటీ
- జిల్లా రాజకీయ పరిణామాలపై హైకమాండ్‌కు నివేదిక సమర్పణ
- మంత్రిగా తాను తప్పు చేయలేదన్న సురేఖ
- వలస ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన కొండా మురళి
- కుమార్తె రాజకీయ భవిష్యత్తును సమర్థించుకున్న కొండా దంపతులు



3

## భారత్‌లో 2,500 పార్టీలు ఉన్నాయి...

ఆఫ్రికా దేశం ఘనాలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన

దేశ అత్యున్నత పురస్కారంతో ప్రధానికి ఘన సత్కారం

ఘనా పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగం

ఆఫ్రికా అభివృద్ధికి భారత్ తోడ్పాటునందిస్తుందని హామీ

ముప్పై ఏళ్ల తర్వాత ఘనా వెళ్లిన భారత ప్రధానిగా గుర్తింపు



2

## యశోద ఆసుపత్రికి వెళ్లిన కేసీఆర్

వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి వెళ్లిన కేసీఆర్

వెంట భార్య శోభ, కేటీఆర్, హరీశ్ రావు, సంతోష్ కుమార్

గతంలోను ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకున్న కేసీఆర్



2

## ఖర్గేకు కవిత లేఖ.. తీవ్రంగా స్పందించిన టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బీసీలు ఎందుకు గుర్తుకురాలేదని కాంగ్రెస్ ప్రశ్న

స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు తగ్గించింది కేసీఆరేనని మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపణ

మహిళా మంత్రి లేనప్పుడు కవిత ఎందుకు స్పందించలేదని నిలదీత



2

## కేసీఆర్ తోనే మాట్లాడతా.. వేరే వాళ్ళతో పని లేదు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి తీవ్ర వ్యాఖ్యలు

కేసీఆర్ అసెంబ్లీకి వస్తేనే చర్చకు సిద్ధమని స్పష్టీకరణ

కేటీఆర్, హరీశ్ రావులను తాము లెక్కలోకి తీసుకోబోమని వ్యాఖ్య

హరీశ్ రావు కేవలం ఎమ్మెల్యే మాత్రమేనని ఎద్దేవా

తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని పునరుద్ఘాటన



3

# జీతాల్లో హైదరాబాద్‌దే అగ్రస్థానం..

## ఫ్రెషర్స్‌కు చెన్నై స్వర్గధామం!

అనుభవజ్ఞులకు అత్యధిక జీతాలు అందిస్తున్న నగరంగా హైదరాబాద్

ఉద్యోగంలో కొత్తగా చేరే ఫ్రెషర్స్‌కు చెన్నైలో బెస్ట్ శాలరీలు

ఇండీడ్ 'పేమ్యాప్ సర్వే'లో వెల్లడైన కీలక విషయాలు

ఢిల్లీ, ముంబైలలో జీవన వ్యయానికి సరిపోని జీతాలు

జీతాల విషయంలో ఐటీ రంగం ఆధిపత్యం యధాతథం



2

## ఆసరా పెన్షన్ల పెంపు కోసం మహాగర్జన : మందకృష్ణ మాదిగ



2

## ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలవడం కష్టమే

జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ బలంగా ఉన్నది మంత్రులకు తేల్చిచెప్పిన స్థానిక కాంగ్రెస్ నేతలు

మేయర్ విజయలక్ష్మి వస్తే నష్టమేనని ఆగ్రహం

కీలక నేతలతో వివేక్, పొన్నం రహస్య సమావేశం

ఏ పని ఉన్నా తమను కలవాలన్న మంత్రులు

కార్యకర్తల సౌకర్యాల బాధ్యత మంత్రి వివేక్‌కు

టీడీపీ పోటీలో ఉంటుందని,కాంగ్రెస్‌కు సహకరిస్తుందని పెద్దల హామీ..!



2

## బీసీ బిల్లు కోసం బీఆర్ఎస్ బరాబర్ కొట్లాడుతది..

బీసీ రిజర్వేషన్ల తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

జులై 17 న రైలు రోకో చేయబోతున్నాం..



2

## హైదరాబాద్‌కు ప్రపంచ నగరాలతోనే పోటీ

మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కును ప్రారంభించిన సీఎం రేవంత్

వందేళ్ల లక్ష్యంతో 'విజన్2047' ప్రణాళికను రచిస్తున్నామన్న ప్రభుత్వం

పెట్టుబడిదారులకు పూర్తి రక్షణ కల్పిస్తామని హామీ

తయారీ రంగంలో 9 శాతానికి పైగా వృద్ధి సాధించామన్న మంత్రి శ్రీధర్ బాబు

15 రోజుల్లోనే పరిశ్రమల అనుమతులు మంజూరు చేస్తున్నామని వెల్లడి




2

# హైదరాబాద్‌కు ప్రపంచ నగరాలతోనే పోటీ

- మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కును ప్రారంభించిన సీఎం రేవంత్
- వందేళ్ల లక్ష్యంతో 'విజన్-2047' ప్రణాళికను రచిస్తున్నామన్న ప్రభుత్వం
- పెట్టుబడిదారులకు పూర్తి రక్షణ కల్పిస్తామని హామీ
- తయారీ రంగంలో 9 శాతానికి పైగా వృద్ధి సాధించామన్న మంత్రి శ్రీధర్ బాబు
- 15 రోజుల్లోనే పరిశ్రమల అనుమతులు మంజూరు చేస్తున్నామని వెల్లడి

హైదరాబాద్ జూలై 03(సిద్దిపేట పవర్):

తెలంగాణ రాజధాని హైదరాబాద్ దేశంలోని ఇతర నగరాలతో పోటీ పడటం లేదని, ప్రపంచంలోని అగ్రశ్రేణి నగరాలతో పోటీ పడుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, రాబోయే వందేళ్లను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి ప్రణాళికలు రచిస్తున్నామని స్పష్టం చేశారు.

గురువారం నాడు రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ముఖ్యమంత్రి పర్యటించారు. అక్కడ కొత్తగా ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ పార్కుతో పాటు, 'మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ' తయారీ విభాగాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు.

తమ కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికే ఒక 'ఫ్యూచర్ సిటీ'ని అందిస్తోందని పేర్కొన్నారు. "రానున్న వందేళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని 'విజన్ 2047' ప్రణాళికను రూపొందించాం. నగర అభివృద్ధి కోసం దేశ, విదేశీ కన్సల్టెంట్లు పని చేస్తున్నారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడిదారులకు పూర్తి రక్షణ కల్పించి, వారి వ్యాపారాలు లాభదాయకంగా సాగేలా చూసే బాధ్యత మాది" అని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. అభివృద్ధిలో తెలంగాణ.. తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలతో పోటీ పడుతోందని తెలిపారు.

అంతకుముందు మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో తయారీ రంగం 9 శాతానికి పైగా వృద్ధి సాధిస్తోందని వివరించారు. ప్రభుత్వం ఇటీవల గ్రీన్ ఇండస్ట్రియల్, నూతన ఎంఎస్ఎంఈ పాలసీ2025ను ఆమోదించిందని గుర్తుచేశారు.



కొత్త పరిశ్రమల ఏర్పాటు కోసం 4,200 దరఖాస్తులు రాగా, వాటిలో 98 శాతం దరఖాస్తులను కేవలం 15 రోజుల్లోనే పరిష్కరించామని చెప్పారు. సింగిల్ విండో విధానం ద్వారా పారదర్శకంగా, వేగంగా అనుమతులు మంజూరు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

## ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలవడం కష్టమే

- జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ బలంగా ఉన్నది
- మంత్రులకు తేల్చిచెప్పిన స్థానిక కాంగ్రెస్ నేతలు
- మేయర్ విజయలక్ష్మి వస్తే నష్టమేనని ఆగ్రహం
- కీలక నేతలతో వివేక్, పొన్నం రహస్య సమావేశం
- ఏ పని ఉన్నా తమను కలవాలన్న మంత్రులు
- కార్యకర్తల సౌకర్యాల బాధ్యత మంత్రి వివేక్‌కు
- టీడీపీ పోటీలో ఉంటుందని,కాంగ్రెస్‌కు సహకరిస్తుందని పెద్దల హామీ..!

హైదరాబాద్ జూలై 03(సిద్దిపేట పవర్):

'జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలంగా ఉంది. ఇక్కడి ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలవడం కష్టమే' ఈ మాటలన్నది ఆ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నేతలే. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పరిస్థితిపై స్థానిక నేతలు పార్టీ పెద్దలకు కుండబద్దలు కొట్టినట్టు, సరిగ్గా దృష్టి పెట్టకపోతే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడం కష్టమేనని తేల్చి చెప్పినట్టు తెలిసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్‌లో త్వరలో ఉప ఎన్నిక జరుగనున్నది. ఈ నేపథ్యంలో మంత్రి వివేక్ వెంకటస్వామి నివాసంలో బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, ఝాన్సీ, ఎంపీ అనిల్ యాదవ్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, కాంగ్రెస్ నేతలు అజారుద్దీన్, రోహిణ్‌రెడ్డి రహస్య సమావేశం నిర్వహించినట్టు సమాచారం. ఈ సమావేశానికి జూబ్లీహిల్స్ నియోజకవర్గ డివిజన్లకు చెందిన పలువురు కీలక కార్యకర్తలను పిలిపించుకుని భవిష్యత్ కార్యాచరణపై చర్చించినట్టు తెలిసింది.

**మంత్రి వివేక్‌కు 'ఆర్థిక' బాధ్యత**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి కాంఅగెస్ నేతలు, కార్యకర్తలకు అవసరమైన సౌకర్యాల కల్పన బాధ్యతను మంత్రి వివేక్ వెంకటస్వామికి అప్పగించినట్టు విశ్వసనీయ సమాచారం. ఎవరికి ఏం కావాలన్నా, 'ఆర్థిక' అవసరాలన్నీ ఆయనే తీర్చుతారని నేతలకు చెప్పినట్టు తెలిసింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గ నేతలకు ప్రభుత్వంలో ఎలాంటి పని కావాలన్నా, ఏ అవసరమున్నా మంత్రులు పొన్నం, వివేక్‌లను సంప్రదించాలని సూచించినట్టు భోగట్టా. సదరు మంత్రులు కూడా 'మీకు మేమున్నాం. ఇప్పటి నుంచి పూర్తి బాధ్యత మాదే. మీకు ఏం కావాలన్నా మమ్మల్ని అడగండి' అని చెప్పినట్టు తెలిసింది.

**ఖర్గే సభకు 10వేల మంది టార్గెట్**

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ నెల 4న ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న సభకు జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి 10 వేల మందిని తరలించాలని లక్ష్యంగా పెట్టినట్టు సమాచారం. ఈ మేరకు ఆ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల నేతలకు టార్గెట్ ఫిక్స్ చేసినట్టు తెలిసింది. ఇందుకు అవసరమైన వసతులన్నీ మంత్రి వివేక్ చూసుకుంటారని చెప్పినట్టు సమాచారం.

**మేయర్‌పై నేతల గుస్సా**

డివిజన్లలో తాను పర్యటనకు వెళితే కాంగ్రెస్ నేతలు, కార్యకరలెవరూ రావడం లేదని, తనకు సహకరించడం లేదని మేయర్ విజయలక్ష్మి ఈ సమావేశంలో చెప్పడంతో ఆమెపై కాంగ్రెస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఓ దశలో స్థానిక నేతలంతా ఆమెపై తిరుగుబాటు చేసి, 'అసలు మా డివిజన్లకు మిమ్మల్ని ఎవరు రమ్మన్నారు? మీరు ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ నాశనమే. నిన్న మొన్న పార్టీలోకి వచ్చి మాపై పెత్తనం చేలాయిస్తామంటే కుదరదు' అని మండిపడినట్టు సమాచారం.

## కేసీఆర్ తోనే మాట్లాడతా.. వేరే వాళ్ళతో పని లేదు

- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి తీవ్ర వ్యాఖ్యలు
- కేసీఆర్ అసెంబ్లీకి వస్తేనే చర్చకు సిద్ధమని స్పష్టీకరణ
- కేటీఆర్, హరీశ్ రావులను తాము లెక్కలోకి తీసుకోబోమని వ్యాఖ్య
- హరీశ్ రావు కేవలం ఎమ్మెల్యే మాత్రమేనని ఎద్దేవా
- తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని పునరుద్ఘాటన

హైదరాబాద్ జూలై 03(సిద్దిపేట పవర్):

రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల కేసీఆర్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రోడ్ల అభివృద్ధి, పనుల పురోగతిపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడరు. ఈ సందర్భంగా కేసీఆర్‌ను ఉద్దేశిస్తూ.. 'కేసీఆర్ అసెంబ్లీకి రావాలి, ఆయన వస్తే ఆ పార్టీ నేతలు కోరుతున్నట్టు అన్ని అంశాలపై చర్చ జరుపుతాం' అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులైన హరీష్ రావు, కేటీఆర్‌లతో తమకు సంబంధం లేదని, వారు 'లెక్కలోకి కూడా రారు' అని వ్యాఖ్యానించారు.

కావాలంటే వారితో రేవంత్ రెడ్డి మాట్లాడతారు, నా రేంజ్ అది కాదు అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తాము కీలకంగా పనిచేశామని, తెలంగాణ రాష్ట్ర సాధనకు కాంగ్రెస్ పార్టీయే కృతజ్ఞతలకు అర్హమని పేర్కొన్నారు. హరీష్‌రావును "ఉత్తి ఎమ్మెల్యే"గా అభివర్ణిస్తూ.. ఆయన డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కాదని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా కేసీఆర్ రావాలని, ఆయన వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వ తప్పులు, ఒప్పులపై చర్చించాలని డిమాండ్ చేశారు.

మరోవైపు రోడ్ల అభివృద్ధిలో తెలంగాణ దేశానికే రోల్ మోడల్ గా ఉండేలా చేస్తున్నామని అన్నారు. రోడ్డు ప్రమాదాల్లో భారత్ ప్రపంచంలోనే ముందు ఉందని, అందులో తెలుగు రాష్ట్రాలు మరీ ముందున్నాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాద నివారణకు బ్లాక్ స్పాట్స్ గుర్తించి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. హ్యామ్ పద్ధతిలో రోడ్ల నిర్మాణాలను మూడేళ్లలో పూర్తి చేస్తామని, 4 లైన్ల రోడ్లను 6 లైన్లుగా మార్చడం వల్ల ప్రక్రియ ఆలస్యం అవుతోందని కోమటిరెడ్డి పేర్కొన్నారు.

## ఆసరా పెన్షన్ల పెంపు కోసం మహాగర్జన : మందకృష్ణ మాదిగ

హైదరాబాద్ జూలై 03(సిద్దిపేట పవర్):

వికలాంగులు , ఆసరా పెన్షన్ దారుల కోసం ప్రభుత్వం హామీ ఇచ్చిన పెన్షన్ పెంపును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, వచ్చే ఆగస్టు 13న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో "మహాగర్జన" పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్టు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ వెల్లడించారు.

బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లు పెంచాల్సిందే. లక్షల మంది ఆసరా, వికలాంగుల పెన్షనుదారులను సమీకరిస్తాం. మహాగర్జనతో హైదరాబాద్ రహదారులను దిగ్బంధిస్తాం. ఆగస్టు 15 నుంచి 20 మధ్యలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. అందులోపే వికలాంగులకు రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం," అన్నారు.

మంద కృష్ణ ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరించారు. "ఇంకా మొండితనం కొనసాగితే, ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం" అని పేర్కొన్నారు. మహాగర్జన ద్వారా తమ ఆవేదనను రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టంగా తెలియజేస్తామని, తమ హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని తెలిపారు.



## భారత్‌లో 2,500 పార్టీలు ఉన్నాయి...

- ఆఫ్రికా దేశం ఘనాలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన
- దేశ అత్యున్నత పురస్కారంతో ప్రధానికి ఘన సత్కారం
- ఘనా పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగం
- ఆఫ్రికా అభివృద్ధికి భారత్ తోడ్పాటునందిస్తుందని హామీ
- ముప్పై ఏళ్ల తర్వాత ఘనా వెళ్లిన భారత ప్రధానిగా గుర్తింపు

నేషనల్‌బ్యూరో జూలై 03(సిద్దిపేట పవర్):

"భారతదేశంలో సుమారు 2,500 రాజకీయ పార్టీలు ఉన్నాయి" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రకటన విన్న ఘనా పార్లమెంట్ సభ్యులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. వారి స్పందనను గమనించిన ప్రధాని మోదీ చిరునవ్వులు చిందించారు. ఆఫ్రికా దేశమైన ఘనాలో పర్యటిస్తున్న ఆయన, గురువారం ఆ దేశ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత ప్రజాస్వామ్య వైవిధ్యం, దాని స్ఫూర్తి గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు.

దేశంలోని వివిధ రాష్ట్రాలను భిన్నమైన పార్టీలు పాలిస్తున్నాయని, 22 అధికారిక భాషలతో పాటు వేల సంఖ్యలో ఇతర భాషలు ఉన్నాయని మోదీ తెలిపారు. ఈ భిన్నత్వమే భారతీయుల విశాల హృదయానికి కారణమని, అందుకే ప్రపంచంలో ఎక్కడికెళ్లినా భారతీయులు అందరితో సులభంగా



కలిసిపోతారని వివరించారు.


ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీకి అరుదైన గౌరవం దక్కింది. ఘనా దేశ అత్యున్నత పురస్కారమైన 'ది ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' అవార్డుతో ఆ దేశ ప్రభుత్వం ఆయనను సత్కరించింది. రాజధాని అక్రాలో జరిగిన కార్యక్రమంలో ఘనా అధ్యక్షుడు జాన్ డ్రమానీ చేతుల మీదుగా మోదీ ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఈ అవార్డును 140 కోట్ల మంది భారతీయులకు అంకితమిస్తున్నట్లు ప్రధానమంత్రి ప్రకటించారు.

2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని మోదీ పునరుద్ఘాటించారు. ఆఫ్రికా అభివృద్ధి ప్రయాణంలో భారత్ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. జీ20 కూటమిలో ఆఫ్రికా యూనియన్‌కు శాశ్వత సభ్యత్వం లభించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గత మూడు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని ఘనాలో పర్యటించడం ఇదే మొదటిసారి.

## యశోద ఆసుపత్రికి వెళ్లిన కేసీఆర్

- ఖర్గేకు కవిత లేఖ.. తీవ్రంగా స్పందించిన టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బీసీలు ఎందుకు గుర్తుకురాలేదని కాంగ్రెస్ ప్రశ్న
- స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు తగ్గించింది కేసీఆరేనని మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపణ
- మహిళా మంత్రి లేనప్పుడు కవిత ఎందుకు స్పందించలేదని నిలదీత

హైదరాబాద్ జూలై 03(సిద్దిపేట పవర్):



బీసీ రిజర్వేషన్ల అంశంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ రాయడంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. కవిత చర్య హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు బీసీల గురించి పట్టించుకోని బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు లేఖలు రాయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఏ హోదాలో కవిత ఈ లేఖ రాశారో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకురాలిగానా? లేక జాగృతి అధ్యక్షురాలిగానా? అని ఆయన ప్రశ్నించారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను 21 శాతానికి కుదించారని, ఆ నిర్ణయం తీసుకున్నప్పుడు కవిత ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు.

అంతేగాక 2014 నుంచి 2018 మధ్య రాష్ట్ర క్యాబినెట్‌లో ఒక్క మహిళకు కూడా ప్రాతినిధ్యం లేనప్పుడు, మహిళా ఉద్యమ నాయకురాలిగా చెప్పుకునే కవిత ఎందుకు స్పందించలేదని ఆయన విమర్శించారు. సాటి మహిళలకు అన్యాయం జరుగుతున్నప్పుడు మాట్లాడని కవితకు ఇప్పుడు బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు.

## బీసీ బిల్లు కోసం బీఆర్ఎస్ బరాబర్ కొట్లాడుతది..

- బీసీ రిజర్వేషన్ల తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి
- జులై 17 న రైలు రోకో చేయబోతున్నాం..

హైదరాబాద్ జూలై 03(సిద్దిపేట పవర్):

42శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు చట్టరూపం తీసుకురావాలని.. అప్పటి వరకు బీసీ బిల్లు కోసం బీఆర్ఎస్ బరాబర్ కొట్లాడుతదని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. కవిత మాట్లాడుతూ.. బీసీ బిల్లు తీసుకురావాలని కేంద్రం పై ఒత్తిడి తెస్తున్నాం.. అందుకోసం జులై 17 న రైలు రోకో చేయబోతున్నాం.. రైలు రోకోకు మద్దతు ఇవ్వమని కొన్ని పార్టీలను కలిశాం.. బీజేపీ బీసీ బిల్ పెట్టె విదంగా చేయాలని కొత్తగా ఎన్నికైన రామచందర్ రావు కు లేఖ రాశాము.. ఈ రోజు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే హైదరాబాద్ వస్తున్నారు.. ఖర్గే కు లేఖ ద్వారా మేము విజ్ఞప్తి చేస్తున్నాం.. కేంద్రం పై ఒత్తిడి తేవాలని ఖర్గే ను కోరుతున్నాం.. ప్రభుత్వం కులగణన చేసిన వివరాలు బయట పెట్టమని డిమాండ్ చేస్తున్నామన తెలిపారు.

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఏమి తేల్చిందో వివరాలు బయట పెట్టాలి.. రైలు రోకో కు మద్దతు ఇవ్వాలని బీసీ సమాజాన్ని విజ్ఞప్తి చేస్తున్నాం.. డెక్కన్ నుంచి ఢిల్లీ వెళ్లే ప్రతి రైలు ను ఆపుదాం.. ఢిల్లీ కి మన గొంతు వినిపించేలా చేద్దాం.. కలిసి వచ్చే అన్ని ప్రజా సంఘాలను ఆహ్వానిస్తున్నాం.. జులై 8 న ఢిల్లీ వెళ్తున్నాం.. అక్కడ ప్రెస్ మీట్ పెట్టి కేంద్రాన్ని బీసీ బిల్లు పై అడుగుతాం.. బనకచర్ల ప్రాజెక్టు కాంట్రాక్టర్ల కోసం కట్టే ప్రాజెక్టు అని కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చెప్పారు.. ఇప్పటి కైనా సీఎం కళ్ళు తెరిచి బనకచర్ల ఆపే విదంగా కొట్లాడాలి అని ఎమ్మెల్సీ కవిత అన్నారు.

## జీతాల్లో హైదరాబాద్‌దే అగ్రస్థానం... ఫ్రెషర్స్‌కు చెన్నై స్వర్గధామం!

- అనుభవజ్ఞులకు అత్యధిక జీతాలు అందిస్తున్న నగరంగా హైదరాబాద్
- ఉద్యోగంలో కొత్తగా చేరే ఫ్రెషర్స్‌కు చెన్నైలో బెస్ట్ శాలరీలు
- ఇండీడ్ 'పేమ్యాప్ సర్వే'లో వెల్లడైన కీలక విషయాలు
- ఢిల్లీ, ముంబైలలో జీవన వ్యయానికి సరిపోని జీతాలు
- జీతాల విషయంలో ఐటీ రంగం ఆధిపత్యం యధాతథం


హైదరాబాద్ జూలై 03(సిద్దిపేట పవర్): భారతదేశంలో ఉద్యోగ వేతనాల విషయంలో సరికొత్త ట్రెండ్ మొదలైంది. ఒకప్పుడు బెంగళూరు, ముంబై, ఢిల్లీ వంటి మహానగరాలు మాత్రమే అధిక జీతాలకు చిరునామాగా ఉండేవి. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారుతోంది. ముఖ్యంగా దక్షిణాది నగరాలైన చెన్నై, హైదరాబాద్‌తో పాటు అహ్మదాబాద్ వంటి నగరాలు కొత్త శాలరీ హాట్‌స్పాట్లుగా ఎదుగుతున్నాయి. ప్రముఖ జాబ్ పోర్టల్ 'ఇండీడ్' విడుదల చేసిన 'పేమ్యాప్ సర్వే'లో ఈ ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. దేశవ్యాప్తంగా 1,311 యాజమాన్యాలు, 2,531 మంది ఉద్యోగుల నుంచి సేకరించిన అభిప్రాయాలతో ఈ నివేదికను రూపొందించారు. కరోనా అనంతర ఆర్థిక వ్యవస్థలో జీతాల ప్రమాణాలు, రంగాల వారీగా ధోరణులు, ఉద్యోగుల మనోభావాలను అర్థం చేసుకోవడమే ఈ సర్వే ముఖ్య ఉద్దేశం.

**ఫ్రెషర్లకు చెన్నై.. అనుభవజ్ఞులకు హైదరాబాద్!**

ఈ సర్వే ప్రకారం, ఉద్యోగ జీవితాన్ని ఇప్పుడే ప్రారంభిస్తున్న ఫ్రెషర్లకు (02 ఏళ్ల అనుభవం) చెన్నై నగరం అత్యుత్తమ గమ్యస్థానంగా నిలుస్తోంది. ఇక్కడ అన్ని రంగాల్లో కలిపి ఫ్రెషర్లు నెలకు సగటున రూ. 30,100 జీతం అందుకుంటున్నారు. మరోవైపు, మధ్యస్థాయి, సీనియర్ స్థాయి (58 ఏళ్ల అనుభవం) ఉద్యోగులకు అత్యధిక వేతనాలు అందించడంలో హైదరాబాద్ నగరం అగ్రస్థానంలో ఉంది. ఇక్కడ అనుభవజ్ఞులు నెలకు రూ. 69,700 వరకు సంపాదిస్తున్నారని నివేదిక స్పష్టం చేసింది. ఈ పరిణామం, కెరీర్‌లో ఉన్నత స్థాయికి వెళ్లాలనుకునే వారికి హైదరాబాద్ ఒక ఆకర్షణీయమైన కేంద్రంగా మారుతోందని సూచిస్తోంది.

**మారుతున్న ఉద్యోగ సమీకరణాలు**

గత ఏడాది కాలంలో దేశవ్యాప్తంగా ఉద్యోగుల జీతాలు సగటున 15 శాతం పెరిగినప్పటికీ, ఈ



వృద్ధి సంప్రదాయ ఆర్థిక కేంద్రాలకే పరిమితం కాలేదని నివేదిక పేర్కొంది. "జీతాల విషయంలో సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఉద్యోగులు ఇప్పుడు జీవన వ్యయంతో పాటు కెరీర్ అవకాశాలకు అనుగుణంగా జీతాలు లభించే నగరాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. మా డేటా ప్రకారం, అవకాశాలు ఇకపై కేవలం పెద్ద మెట్రో నగరాలకే పరిమితం కాలేదు, అవి ఇతర నగరాలకు కూడా విస్తరిస్తున్నాయి," అని ఇండీడ్ ఇండియా సేల్స్ హెడ్ శశి కుమార్ వివరించారు.

**ఖరీదైన నగరాలు.. తక్కువ సంతృప్తి**

సర్వేలో పాల్గొన్న వారిలో 69 శాతం మంది ఉద్యోగులు తాము నివసిస్తున్న నగరాల్లో జీవన వ్యయానికి తగినట్లుగా తమ ఆదాయం లేదని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఢిల్లీ (96%), ముంబై (95%), పుణె (94%), బెంగళూరు (93%) వంటి ఖరీదైన మెట్రో నగరాల్లో ఈ అసంతృప్తి అత్యధికంగా ఉంది. దీనికి విరుద్ధంగా చెన్నై, హైదరాబాద్, అహ్మదాబాద్, కోల్‌కతా వంటి నగరాలు తక్కువ ఖర్చుతో కూడుకున్నవిగా ఉండటంతో, ఉద్యోగులకు ఆర్థికంగా కొంత వెసులుబాటు లభిస్తున్నట్లు తెలుస్తోంది.


**ఐటీ రంగం హవా**

రంగాల వారీగా చూస్తే, అన్ని స్థాయిల అనుభవజ్ఞులకు అధిక జీతాలు అందించడంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ/ఐటీఈఎస్) రంగం తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. డిజిటల్, ఏఐ ఆధారిత నైపుణ్యాలకు పెరుగుతున్న డిమాండే ఇందుకు ప్రధాన కారణం. ఈ రంగంలో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ నుంచి హెచ్‌ఆర్ ఇంజనీర్ల వరకు వివిధ హోదాల్లోని ఫ్రెషర్లు సగటున రూ. 25,000 నుంచి రూ. 30,500 మధ్య జీతం పొందుతున్నట్లు నివేదిక పేర్కొంది.

## ఖర్గేకు కవిత లేఖ.. తీవ్రంగా స్పందించిన టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బీసీలు ఎందుకు గుర్తుకురాలేదని కాంగ్రెస్ ప్రశ్న
- స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు తగ్గించింది కేసీఆరేనని మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపణ
- మహిళా మంత్రి లేనప్పుడు కవిత ఎందుకు స్పందించలేదని నిలదీత

హైదరాబాద్ జూలై 03(సిద్దిపేట పవర్):



బీసీ రిజర్వేషన్ల అంశంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ రాయడంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. కవిత చర్య హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు బీసీల గురించి పట్టించుకోని బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు లేఖలు రాయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఏ హోదాలో కవిత ఈ లేఖ రాశారో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకురాలిగానా? లేక జాగృతి అధ్యక్షురాలిగానా? అని ఆయన ప్రశ్నించారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను 21 శాతానికి కుదించారని, ఆ నిర్ణయం తీసుకున్నప్పుడు కవిత ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు.

అంతేగాక 2014 నుంచి 2018 మధ్య రాష్ట్ర క్యాబినెట్‌లో ఒక్క మహిళకు కూడా ప్రాతినిధ్యం లేనప్పుడు, మహిళా ఉద్యమ నాయకురాలిగా చెప్పుకునే కవిత ఎందుకు స్పందించలేదని ఆయన విమర్శించారు. సాటి మహిళలకు అన్యాయం జరుగుతున్నప్పుడు మాట్లాడని కవితకు ఇప్పుడు బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు.

# వరంగల్ కాంగ్రెస్‌లో ముదురుతున్న విభేదాలు.. మీనాక్షి నటరాజన్‌ను కలిసిన కొండా దంపతులు

- వరంగల్ కాంగ్రెస్‌లో ముదిరిన వర్గపోరు
- ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో మంత్రి కొండా సురేఖ, మురళి భేటీ
- జిల్లా రాజకీయ పరిణామాలపై హైకమాండ్‌కు నివేదిక సమర్పణ
- మంత్రిగా తాను తప్పు చేయలేదన్న సురేఖ
- వలస ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన కొండా మురళి
- కుమార్తె రాజకీయ భవిష్యత్తును సమర్థించుకున్న కొండా దంపతులు

**హైదరాబాద్ జూలై 03(సిద్దిపేట పవర్):**

తెలంగాణ కాంగ్రెస్‌లో, ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాజుకున్న వర్గపోరు ఇప్పుడు హైకమాండ్ వద్దకు చేరింది. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త, కాంగ్రెస్ నేత కొండా మురళి గురువారం హైదరాబాద్‌లో ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో సమావేశమయ్యారు. జిల్లాలో పార్టీలో జరుగుతున్న అంతర్గత పరిణామాలపై వారు తమ వాదనలతో కూడిన ఒక నివేదికను ఆమెకు అందజేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ పర్యటనకు ఒక రోజు ముందు ఈ భేటీ జరగడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

సమావేశం అనంతరం కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ, మంత్రిగా తాను తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నానని, ఎలాంటి తప్పు చేయలేదని స్పష్టం చేశారు. తన మంత్రిత్వ శాఖకు సంబంధించిన ఫైళ్లను ఎవరైనా పరిశీలించుకోవచ్చని అన్నారు. తమ కుమార్తె సుశ్మిత రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న వార్తలపై స్పందిస్తూ, తన భవిష్యత్తును నిర్మించుకునే హక్కు సుశ్మితకు ఉందని ఆమెను సమర్థించారు.

కొండా మురళి మాట్లాడుతూ, తాను బీసీల ప్రతినిధినని, ప్రజల మద్దతు తనకే ఉందని అన్నారు. "నేను ఎవరికీ భయపడను, నాపై ఎన్ని కేసులు పెట్టినా భయపడలేదు" అని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలని, రాహుల్ గాంధీ ప్రధాని కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

ఇటీవల కొండా మురళి వరంగల్ జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలపై చేసిన వ్యాఖ్యలు పార్టీలో తీవ్ర దుమారం రేపాయి. దీంతో పలువురు నేతలు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశారు. కమిటీ ముందు హాజరై వివరణ ఇచ్చినప్పటికీ, ఆయనకు షోకాజ్ నోటీసు జారీ అయింది. అయినప్పటికీ, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య తమ పదవులకు రాజీనామా చేయాలని మురళి డిమాండ్ చేశారు. వరంగల్ ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన భార్య సురేఖ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కూడా మురళి ఆరోపించినట్లు సమాచారం. పరకాల నియోజకవర్గంలో తమ కుమార్తె సుశ్మితను పోటీకి దింపాలని కొండా దంపతులు భావిస్తుండటంతో, అక్కడి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వర్గంతో తరచూ ఘర్షణలు జరుగుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో కొండా దంపతుల భేటీ చర్చనీయాంశంగా మారింది.






## పాఠశాలను సందర్శించిన మండల విద్యాధికారి

**పోతిరెడ్డిపల్లె ప్రైమరీ స్కూల్ ను సందర్శించిన MEO రచ్చ కిష్టయ్య**

**చేర్యాల, జూలై 3 (సిద్దిపేట పవర్)**

చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లె గ్రామంలో ఉన్న ప్రైమరీ పాఠశాలను మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య సందర్శించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అందరికీ అన్ని సౌకర్యాలు ఉన్నాయో లేదో అని పరిశీలించామని తెలిపారు, అదే విధంగా మధ్యాహ్న భోజనాన్ని కూడా పరిశీలించామని తెలిపారు..ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పిల్లలతో పాఠాలు చెప్పించడం జరిగింది.. కార్యక్రమంలో HM . టింగిరికార్ కిషన్ ఉపాధ్యాయులు D. అయిల్ రెడ్డి, ఈగ ఆంజనేయులు , కర్రోల్ల విజయ్ కుమార్, R. సంధ్యారాణి, స్వరూప ,కవిత పాల్గొన్నారు...



## చలో హైదరాబాద్ ను విజయవంతం చేద్దాం.

**చిన్నకోడూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఓ బి సి సెల్ అధ్యక్షులు బంక చిరంజీవి యాదవ్.**

**చిన్నకోడూర్ జూలై 3 న్యూస్ 10.**

4వ తేది నాడు ఎల్బీ స్టేడియం లో జరగబోయే టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరుగుతున్న భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పాల్గొని ప్రసంగిస్తారు. ఈ యొక్క సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రూ అందరూ, ఎంపి, ఎమ్మెల్సీ లు, ఎమ్మెల్యే లు, వివిధ విభాగాల రాష్ట్ర చైర్మన్లు పాల్గొంటారు. కావున సిద్దిపేట నియోజక వర్గ మరియు చిన్న కోడూరు మండల ఆయా గ్రామాల సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ, మైనార్టీ సెల్, ఓబీసీ సెల్ కిసాన్ సెల్, మరియు మహిళా కాంగ్రెస్ అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయలని బంక చిరంజీవి యాదవ్ పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ మేకల ఎల్లయ్య, సీనియర్ నాయకులు, మేకల పోచమల్లు, కూన శ్రీనివాస్, కాముని కనకరాజు, కాముని స్వామి , కూన సంతోష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.




## ఖర్గే సభను విజయవంతం చేయాలి

**ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తరలిరావాలి**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూలై 3**

దుబ్బాకనియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీన హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించే ఖర్గే సభకు దుబ్బాక పట్టణ మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలిరావాలని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ చిలివేరి రాంరెడ్డి ఈరోజు దుబ్బాక సి ఎస్ ఆర్ కార్యాలయంలో కార్యకర్తలల సమావేశాన్ని నిర్వహించారు.. సందర్భంగా చిలివేరి రాంరెడ్డి మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో మధ్యాహ్నం 3 గంటలకు సభ ప్రారంభం అవుతుందని, కావున దుబ్బాక పట్టణ మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంక్షేమ పథకాలను గడప గడపకు వివరించాలని, సమయం తక్కువగా ఉన్నందున స్వచ్ఛందంగా ప్రజలు తరలి వచ్చేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక పట్టణఅధ్యక్షులు,కూడవెల్లిరామలింగేశ్వరస్వామి దేవస్థానచైర్మన్,కాంగ్రెస్‌పార్టీనాయకులు,మహిళ నాయకురలు కార్యకర్తలు పాల్గొన్నారు....

## పెద్ద గుండవెల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పరికిబాలగౌడ్ రేకులకుంట మల్లికార్జున స్వామి డైరెక్టర్గా ఎన్నిక

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జులై 3 ప్రతినిధి**

దుబ్బాక మండలం పరిధిలోని పెద్ద గుండవెల్లి గ్రామానికి చెందిన పరికి బాలా గౌడ్ రేకులకుంట మల్లికార్జున దేవస్థానం డైరెక్టర్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పరికి బాలా గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నారు సంక్షేమ పథకాలన్నీ గడపగడపకు అందజేస్తామని పార్టీ పటిష్టతకు కృషి చేస్తామని మరియు మల్లికార్జున దేవస్థానంలో డైరెక్టర్ గా నియామకం చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు బాబురావు, యాడారం భాస్కర్ గౌడ్ రాళ్ల బండి రవి తదితరులు పాల్గొన్నారు.



## బి ఐ ఎస్ ఆధ్వర్యంలో హాల్ మార్క్ పై అవగాహన సదస్సు




- ఆల్ మార్క్ ఉన్న బంగారం కొన్నట్లయితే మీరు స్వచ్ఛమైన బంగారం కొన్నట్లే
- బి ఐ ఎస్ హెచ్ఎంఆర్ ప్రశాంతి మేడం

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూలై 3 ప్రతినిధి**

సిద్దిపేట అర్బన్ ఇంద్రకాంతి మహిళా సంఘం భవన్లో ఈరోజు కన్జ్యూమర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కుంభాల రవీందర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రాల శ్రీనివాస్ సబ్ అధ్యక్షత నిర్వహించారు. సిద్దిపేట ఐకెపి మహిళ సీఐలకు కన్జ్యూమర్ మహిళా అసోసియేషన్ సభ్యులకు నిర్వహించిన సభ బ్యూరో యాప్ ఇండియన్ స్టాండర్డ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బి ఐ ఎస్ హెచ్ఎంఆర్ ప్రశాంతి ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారులు ఆల్ మార్క్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆల్ మార్కు అంటే మీకు తెలుసా. ఆల్ మార్క్ ఉన్న బంగారం కొన్నట్లయితే మీరు స్వచ్ఛమైన బంగారం కొన్నట్లే. స్మార్ట్ ఫోన్ లో బిఐఎస్ యాప్ను డౌన్లోడ్ చేసుకొని బంగారం నాణ్యతను తెలుసుకోవాలని అన్నారు. ఈ మూడు గుర్తులు తప్పనిసరిగా చూసుకోవాలి ఒక వస్తువు కొనుగోలు చేసేటప్పుడు ఐఏఎస్ మార్కు ఉన్నదా లేదా కచ్చితంగా చూడాలని అన్నారు. నాణ్యత భద్రత విషయంలో జాగ్రత్తగా పాటించాలని అన్నారు. బంగారం హాల్ మార్కు ఉంటేనే కొనుగోలు చేయాలని అన్నారు. ఏదైనా పొరపాటున బిఏఎస్ మార్కు లేకుంటే బంగారం కొన్నట్లయితే మా దృష్టికి తీసుకురావాలని వారు అన్నారు. ఫిర్యాదు కూడా చేయచ్చని వారు అన్నారు. ఫిర్యాదుదారులను పేర్లను రహస్యంగా ఉంచుతామని అన్నారు ఈ కార్యక్రమంలో రీసెర్చ్ పర్సన్ గోవిందం అబాకస్ మ్యాథమెటిక్స్ డి మురహరి టీచర్ ఏపీఓ ధర్మసాగర్ కన్జ్యూమర్ అసోసియేషన్ అధికార ప్రతినిధి బండమీది మల్లయ్య. ఆస బాబు. ఆర్టిఏ జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి. మహిళ మండల అధ్యక్షురాలు కావ్య. మండల సమైక్య కార్యదర్శి జ్యోతి. కోశాధికారి రజిత. మహిళా కన్జ్యూమర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు నెల్లుట్ల నరసవ్వ. చంద్రకళ. ఆస ముత్యం. దుబ్బాక పరుశురాములు. మామిండ్ల రాణి. లక్ష్మి. మహమ్మద్ పైసద్దీన్. నరేష్ గడ్డం. పరశురాములు. జాంగిర్ మహిళా సంఘాల ప్రతినిధులు మలబార్ గోల్డ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## దుబ్బాకకు బస్సులు కావాలె..

**దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జులై 3 ప్రతినిధి**

టీజీ ఆర్టీసీమేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ కు విజ్ఞప్తి చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చాలీచాలని బస్సులతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని, దుబ్బాక బస్ డిపో కు అదనంగా బస్సులు అందించి,అభివృద్ధికి తోడ్పాటు అందించాలని టీజీ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వి సిసజ్జనార్ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ లోని ఆర్టీసీ భవన్ లో టీజీ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వి సిసజ్జనార్ ఐపీఎస్ మర్యాద పూర్వకంగా కలిసి దుబ్బాక డిపో కు 10 బస్సులతో పాటు పలు అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక డిపోకు కొత్త బస్సులు 10 కావాలని వారు కోరారు. దుబ్బాక నియోజకవర్గంలో చదువుకోవడానికి వెళ్లే విద్యార్థులకు సమయానికి బస్సులు రాక క్లాసులకు దూరమవుతున్నారని వారు అన్నారు. వివిధ గ్రామాల కార్మికులు కూలీలు సిద్దిపేట పట్టణాలకు వెళ్లి పని చేసుకునే సమయానికి బస్సులు రాక పొట్టకు తిప్పలవుతుందని కూలీలు మా దృష్టికి తీసుకొచ్చారని ఆయన అన్నారు. వెంటనే దుబ్బాక డిపోకు కొత్త బస్సులు తెప్పించాలని వారు కోరారు





## రెవెన్యూ డివిజన్ మరిచిన ఎంపీ

**నాలుగు మండలాల యూత్ ఇంచార్జి శివగారి అంజయ్య**

**చేర్యాల, జూలై 3 (సిద్దిపేట పవర్)** ఈరోజు చేర్యాల BRSV పట్టణ అధ్యక్షులు ఒగ్గు శ్రీశైలం గారి అధ్యక్షతన నాలుగు మండలాల యూత్ ఇన్చార్జి శివగారి అంజయ్య గారు మాట్లాడుతూ ఈరోజు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదలకు ఇండ్ల పట్టాల పేరుతో చేర్యాలకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి రావడం చాలా సిగ్గుచేటు అని ఆరోజు ఎలక్షన్లో రెవెన్యూ డివిజన్ తప్పకుండా చేస్తామని మాట ఇచ్చి దాదాపు 18 నెలలు పూర్తి కావస్తున్న ఇంత వరకు ఆ మాట ఎత్తడం లేదని, మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికల్లో రెవెన్యూ డివిజన్ పేరుతో డ్రామాలు ఆడి మళ్లీ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు.. కానీ ప్రజలు అన్ని గమనిస్తున్నారు ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లోపు రెవెన్యూ డివిజన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈరోజు ఎంపీ నోటా రెవెన్యూ డివిజన్ మాట వస్తుందని ఈ డివిజన్ ప్రజలు ఆశించారు కానీ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రజల కోరికను వమ్ము చేశారని అన్నారు.. ఈరోజు చేర్యాల్లో పేదలకు 30 మందికి మాత్రమే ఇండ్లు ఇవ్వడం చాలా బాధాకరం అని అన్నారు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు నమ్మి ప్రజలు ఓట్లు వేశారు కానీ ప్రజలను మాత్రం నిండుగా మోసగించి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం మొదట రెవెన్యూ డివిజన్ ను ప్రకటించిన తర్వాతే MP మళ్లీ చేర్యాల కు రావాలని ఒక్క వేళ రెవెన్యూ డివిజన్ ప్రకటించకుంటే వచ్చే ఎన్నికలలో ప్రజలను ఓట్లు అడిగే హక్కు లేదని ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేర్యాల మాజీ పట్టణ అధ్యక్షులు చింతల పర్శరాములు,యూత్ పట్టణ అధ్యక్షులు యాట బిక్షపతి,7వార్డు అధ్యక్షుడు కామలా అనిల్,12వాడు అధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్, పాక బాలయ్యా తదితరులు పాల్గొన్నారు......

## జిల్లా ఫస్ట్ అడిషనల్ కోర్టు ఏవో గా ఆసిఫ్ ఎక్బల్

ఆసిఫ్ ఎక్బల్ జ్యూడిషియల్ డిపార్ట్మెంట్ లో 1985 లో మెదకు జిల్లాలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి,సీనియర్ అసిస్టెంట్ గా 2013లో మరియు సూపరింటెండెంట్ గా 2016లో 2020లో సీ.సూపరింటెండెంట్ గా బాధ్యతలు చెప్పటి అంచెలంచెలుగా ఎదిగి సిద్దిపేట జిల్లా ఏర్పడి న తర్వాత సిద్దిపేట జిల్లా ఫస్ట్ అడిషనల్ కోర్టు ఏవో గా బాధ్యతలు స్వీకరించి జిల్లా జ్యూడిషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులుగా కొనసాగుతున్న ఆసిఫ్ ఎక్బల్ ను పలువురు కోర్ట్ సిబ్బంది మరియు న్యాయవాదులు అభినందించారు..



## గ్రామస్థాయి నాయకులతో జాతీయ నాయకుల సమావేశం

**తొలిసారి గ్రామస్థాయి నాయకులతో జరిగే సమావేశాన్ని విజయవంతం చేయండి**

**నంగునూరు, జులై 3 (సిద్దిపేట పవర్)**

కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు గ్రామస్థాయి నాయకులతో శుక్రవారం హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియంలో సమావేశం నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నంగునూరు మండలం మాజీ అధ్యక్షుడు ఎండి ఇమ్రాన్ తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దేశంలో తొలిసారిగా గ్రామ స్థాయి నాయకులతో రే హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియంలో సమావేశం నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ సమావేశానికి జాతీయ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొంటారని వివరించారు. దేశంలోనే తొలిసారి గ్రామస్థాయి కాంగ్రెస్ జాతీయ స్థాయి అధ్యక్షుడు నిర్వహిస్తున్న ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



